## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:246 | సోమవారం ఏప్రిల్ 6, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## శత్రు భూభాగం నుంచి

# పైలట్‌ను రక్షించడం..

## అంత సులువు కాదు!

'లీవ్ నో మ్యాన్ బిహైండ్'..! ప్రపంచవ్యాప్తంగా ప్రొఫెషనల్ సైన్యాలు పాటించే సూత్రమిది. యుద్ధరంగంలో గాయపడి, నిస్సహాయుడిగా ఉన్న సహచర సైనికుడిని వదిలేయకూడదన్నది దీని సారాంశం. అతడిని రక్షించడానికి అన్ని ప్రయత్నాలూ చేయాలి. శత్రు గగనతలంలోకి చొచ్చుకెళ్లి, దాడులు చేసే యుద్ధవిమాన పైలట్లకు ప్రమాదం ఎక్కువ! తమ ఫైటర్ జెట్‌లో సాంకేతిక లోపం వల్ల కానీ ప్రత్యర్థి క్షిపణి దాడి వల్ల కానీ వారు శత్రు భూభాగంలో దిగాల్సి ఉంటుంది. వీరిని రక్షించి, వెనక్కి తీసుకురావడం చాలా సంక్లిష్టం. ఇరాన్ భూభాగంలో ఇదేరీతిలో చిక్కుకుపోయిన తమ పైలట్‌ను కాపాడటానికి అమెరికా సర్వశక్తులొడ్డుతోంది. శత్రు భూభాగంలో చిక్కుకుపోయిన పైలట్‌ను రక్షించడానికి అమెరికా మిలటరీ.. కంబాట్ సెర్చ్ అండ్ రెస్క్యూ(సీఎస్ఏఆర్) అనే ప్రత్యేక వ్యవస్థను ఉపయోగిస్తుంది. ఇందులో అత్యంత సమన్వయంతో కూడిన భూతల, గగనతల యంత్రాంగాలు ఉంటాయి. పైలట్లను రక్షించడానికి అమెరికా రక్షణశాఖ ఐదు దశలను పాటిస్తోంది.



## చిన్న వెంకన్న ఆలయంలో

# హిజ్రాల అరాచకం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 5 ద్వారకాతిరుమల.** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ముగ్గురు హిజ్రాలు శనివారం ఉదయం పదిన్నర ప్రాంతంలో హల్చల్ చేశారు. అంతరాలయానికి పంపమని అధికారులను కోరగా వారు టిక్కెట్టు లేనిదే పంపమని సూచించడంతో దేవస్థానం ఏఈఓ ని బూతులు మాట్లాడుతూ శపించడం జరిగింది. దేవస్థానం వారు వాళ్ళపై కంప్లైంట్ ఇవ్వకపోవడం గమనార్హం .అంతేకాకుండా అంతరాలయం నుండి బయటకు వచ్చే ద్వారం వద్ద పెద్ద ఎత్తున ఉన్న భక్తుల సమక్షంలో దురుసుగా ప్రవర్తించారు. అక్కడ కూడా సిబ్బందిని తిట్టడం జరిగింది. ఆ తరువాత ధ్వజస్తంభం దగ్గర నుండి పడమర గోపురం వద్దకు చేరుకున్న హిజ్రాలు ఒక పత్రికా విలేఖరి తీసిన వీడియోను చూపించమని అడగడంతోపాటు దాడి చేశారు .ఆ తరువాత దేవాలయ సెక్యూరిటీ సిబ్బంది, ఆలయంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు వచ్చి సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ వారిలో ఒక హిజ్రా మరీ రెచ్చిపోయి బూతులు మాట్లాడటం జరిగింది. అంతేకాకుండా దేవాలయ సిబ్బందిని కూడా కించపరుస్తూ మాట్లాడటం జరిగింది.

మిగతాది 2లో

# క్రీడల్లో తెలంగాణను

## దేశానికే ఆదర్శంగా నిలుపుతాం





- **స్పోర్ట్స్ యూనివర్సిటీ:** అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతామని సీఎం ప్రకటించారు.
- **దక్షిణ కొరియా పర్యటన:** క్రీడా సదుపాయాల కల్పనపై అధ్యయనం చేయడానికి తాము దక్షిణ కొరియాలో పర్యటించామని, అక్కడి మౌలిక సదుపాయాలను ఇక్కడ కూడా అమలు చేస్తామని తెలిపారు.



హైదరాబాద్: జాతీయ స్థాయిలో పోలీసులకు పోటీలు నిర్వహించడం సంతోషకరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొన్నాయన్నారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని చెప్పారు. పోలీసు స్పైగా బీఎన్ మల్లిక్ దేశానికి గొప్ప సేవలు అందించారని తెలిపారు.
"ఒలింపిక్స్ పతకాల గెలుపులో మనం చాలా చిన్న దేశాలకంటే వెనుకబడి ఉన్నాం. దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవు. సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించాం. పేజి 2లో ▶

## పెన్నానదిలో స్నానానికి దిగి


# ఒకరి మృతి..



కడప: వైఎస్సార్ కడప జిల్లా వల్లూరు మండలం పుష్పగిరి వద్ద పెన్నా నదిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. దీంతో పోలీసులు వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. ఒకరి మృతదేహం లభ్యమైంది. మరో ఇద్దరి ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ముగ్గురు యువకులను కడపకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

# నకిలీ బాబా- శిందే మధ్య ఫోన్ కాల్స్..

## సీడీఆర్ లీక్‌పై వివాదం



తాంత్రిక పూజల పేరుతో పలువురు మహిళలపై అత్యాచారాలు జరిపిన కేసు లో నాసిక్ నకిలీ బాబా అశోక్ ఖరాత్ అరెస్టైన విషయం తెలిసిందే. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే తో ఆయన పలుమార్లు ఫోన్‌లో మాట్లాడిన సీడీఆర్ రికార్డులు ఇటీవల బయటకు రావడంతో మహారాష్ట్ర రాజకీయాల్లో గందరగోళం నెలకొంది. గుర్తు తెలియని వాట్సప్ నెంబర్ నుంచి ఈ రికార్డింగ్స్ షేర్ చేసినట్లు సామాజిక కార్యకర్త అంజలీ దమానియా శుక్రవారం వెల్లడించడంతో ఈ విషయం బయటకు వచ్చింది. పేజి 2లో ▶

## క్షమాపణలు చెప్పినా.. ఆయన్ను వదిలిపెట్టం: రాహుల్ గాంధీ



- అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా.. ఆయన్ను వదిలిపెట్టబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.

2లో..

# బీఆర్ఎస్ లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

## పిచ్చి ప్రచారాలు మానుకోండి: ఈటల



2లో..

## చిన్న వెంకన్న ఆలయంలో

# హిజ్రాల అరాచకం.





మొదటి పేజీ తరువాయి

ఇంత జరుగుతున్నప్పటికీ దేవాలయ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. అంతేకాకుండా హిజ్రాలు శనివారం సాయంత్రం ద్వారకాతిరుమల శ్రీవారి అని వేటి మండపం దగ్గర, శ్రీవారి పాదాలు వద్ద పెళ్లిళ్లు లో సామాన్యులు వద్ద ఒక్కో పెళ్లికి 1,000 నుంచి 5,000 వసూలు చేస్తున్నారు. ఇవ్వకపోతే వారు శాపనార్ధాలు పెడుతూ పెళ్లిళ్లలో నాన రభస చేస్తున్నారు. అంతేకాక స్థానిక ప్రైవేటు కల్యాణ మండపాలలో జరిగే వివాహాలకు హాజరై 10,000 రూపాయలు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తూ ఆయా పెళ్లిళ్ల వద్ద హడావిడి చేస్తున్నారు. ఇవ్వకపోతే శాపనార్ధాలు కూడా పెడుతుంటారు. ఇంత ఇలా జరుగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో వారి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దేవాలయ అధికారులు, భారీగా స్థానిక స్పందిస్తూ ,పోలీసులు కఠినంగా వ్యవహరించాలని భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు. పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని వేచి చూడాల్సి ఉంది.

## చర్చికి లక్ష విరాళం ఇచ్చిన గిరమోని శ్రీను



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 05: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గిరమోని శ్రీను ఆదివారం స్థానిక ఎంబి హేర్బన్ చర్చికి 100000/- రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంలో చర్చి సంఘం సభ్యులు శ్రీనును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చర్చి సభ్యులు మాట్లాడుతూ మందిర నిర్మాణం కొరకు విరాళం అందజేసిన శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపి,ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రభువు ఆశీర్వాదాలు అందజేశారు.

# మావిగన్.. మారీచ!

'ఊరందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెది మరో దారి' అని అంటారు. అమరావతిని మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ పార్టీలూ ఏకాభిప్రాయంతో ఆమోదించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిపక్ష పార్టీ వైసీపీ మాత్రం వ్యతిరేకించడం ఈ సామెతను గుర్తుచేస్తున్నది. రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత మా రాజధాని ఇది అని అధికారికంగా చెప్పుకోవలసి రావడమే దౌర్భాగ్యం అనుకుంటే సదరు బిల్లును కూడా వ్యతిరేకించడాన్ని ఏమనుకోవాలి? పిచ్చికి మందు ఉంటుంది గానీ అసూయ, ద్వేషాలకు మందు ఉండదు. రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందుతున్న సమయంలోనే తాను మళ్లీ అధికారంలోకి వస్తే రాజధానిని మారుస్తానని ప్రకటించడంతో పాటు మచిలీపట్నం --విజయవాడ--గుంటూరును కలిపి 'మావిగన్' పేరిట రాజధానిని ఏర్పాటు చేసుకోవచ్చునని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనతో రాష్ట్ర ప్రజలే కాకుండా వైసీపీ నాయకులు కూడా నిర్ఘాంతపోయారు. అమరావతి అనే పేరు ఉచ్చరించడానికి కూడా జగన్‌రెడ్డి ఎందుకు ఇష్టపడటం లేదో తెలియదు. అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమని, అంత డబ్బును ఒకేచోట ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఆయన పాత పాటనే అందుకున్నారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. రైతులు ఉదారంగా ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బుతోనే మౌలిక సదుపాయాలు, నిర్మాణాలు చేపడుతున్నారు. అమరావతి అనేది సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని తెలిసి కూడా గతంలో చేసిన దుష్ప్రచారాన్ని జగన్‌రెడ్డి మళ్లీ మొదలుపెట్టారు. ఇలాంటి అసంబద్ధ ఆలోచనలు, నిర్ణయాలు, చర్యల వల్ల గత ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నప్పటికీ తమ నాయకుడి వైఖరిలో మార్పు రాకపోవడాన్ని వైసీపీకి, జగన్‌కు మద్దతుగా నిలుస్తున్న బుద్ధిజీవులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో జరిగిందేదో జరిగిపోయింది, ఇకనైనా రాజధాని గురించి మాట్లాడకపోవడం మంచిది అని పలువురు సలహాలు కూడా ఇస్తున్నారు. అయినా ఇవేవీ పట్టని జగన్‌రెడ్డి ఇప్పుడు మూడు రాజధానులను పక్కనపెట్టి 'మావిగన్' అనే కొత్త పేరును తెరపైకి తెచ్చారు. ఈ పేరు చెబుతున్నప్పుడు ఆయన స్వరంలో అంతులేని వెటకారం ధ్వనించింది. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి వైఖరి వెల్లడి అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అదృష్టవంతుడు అని మరోమారు రుజువైంది.

# నకిలీ బాబా- శిందే మధ్య ఫోన్ కాల్స్..

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందిస్తూ..అశోక్ ఖరాత్ కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆడియోలు బయటకు ఎలా లీక్ అయ్యాయనే విషయంపై ఈడీ (జుణ)తో దర్యాప్తు జరిపిస్తామన్నారు. ఒకరి కాల్ డేటా రికార్డులను పొందే హక్కు మరొకరికి ఉండదని అన్నారు. ఈ డేటా ఎలా, ఎవరి ద్వారా లీక్ అయ్యిందో తెలుసుకుంటామన్నారు. అశోక్ ఖరాత్ అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందన్నారు. మరో వైపు ఉప ముఖ్యమంత్రి శిందేపై చేస్తున్న తప్పుడు ప్రచారాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) డిమాండ్ చేసింది.

## క్షమాపణలు చెప్పినా.. ఆయన్ను వదిలిపెట్టం: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా.. ఆయన్ను వదిలిపెట్టబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాంలోని బిశ్వనాథ్ చరియాలీలో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా అభివర్ణించారు.

"అస్సాంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గార్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో నిందితులను 100 రోజుల్లోగా శిక్షిస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక వర్గాలకు ఎస్టీ హోదా ఇస్తామని, తేయాకు కూలీలకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హిమంత నేతృత్వంలోని భాజపా సర్కారు ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని దిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని భాజపా ఏటీఎంలా మార్చేశారని విమర్శించారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పుడు హిమంత క్షమాపణలు కోరినా.. ఆయనపై చర్యలు తప్పవని చెప్పారు.

# క్రీడల్లో తెలంగాణను

## దేశానికే ఆదర్శంగా నిలుపుతాం

తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నాం. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేశాం. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోంది. బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించాం. క్రికెటర్ సిరాజ్‌కు రూ.కోటి, ఇంటి స్థలం ఇచ్చి సత్కరించాం.. డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరం. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ పెరిగింది. హైదరాబాద్ పోలీసులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిలో ముందున్నారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# బీఆర్ఎస్ లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

మొదటి పేజీ తరువాయి

శామీర్‌పేట: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎలాంటి తప్పు చేయకున్నా మెడలు పట్టి బయటకు గెంటేసిన బీఆర్ఎస్ పార్టీలోకి మళ్లీ వెళ్తున్నానని పిచ్చి ప్రచారాలు చేస్తున్న వారికి చెబుతున్నా.. పార్టీలు మారే పరిస్థితి లేదు. పార్టీలు మారడం దుస్తులు మార్చినంత సులభం కాదు.

నన్ను ఎన్నో అవమానాలకు గురి చేస్తూ రాత్రికి రాత్రే బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేశారు. అధికార బలంతో వ్యక్తిగతంగానూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడేమో ఈటల పార్టీ మారుతున్నారని కరీంనగర్‌లో కొందరు పోస్టర్లు వేయడం.. ఆరోపణలు చేయడం నన్ను బాధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలు మారే పరిస్థితి రాదు" అని పేర్కొన్నారు.


## ఫేస్‌బుక్ పరిచయం.. రూ.2.36 కోట్ల మోసం



హైదరాబాద్: ఫేస్‌బుక్‌లో మహిళ పేరుతో పరిచయమైన గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి ఓ వ్యక్తి రూ.2.36 కోట్లు పోగొట్టుకున్నాడు. 'ఫేస్‌బుక్ స్టోర్'లో కొనుగోలు, అమ్మకాలతో లాభాలు వస్తాయన్న బూటకపు మాటలతో మూడున్నర నెలల వ్యవధిలో ఈ డబ్బు బదిలీ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్ ప్రాంతంలో నివసించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వీరభద్రరావుకు గతేడాది ఆగస్టులో ఫేస్‌బుక్‌లో ఒక ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. కోరా పేరుతో పరిచయం చేసుకున్న మహిళ.. తనది సింగపూర్ అని.. ప్రస్తుతం ముంబయిలో పనిచేస్తున్నట్లు చెప్పేది. ఇద్దరి మధ్య కొన్నిరోజులు చాటింగ్ జరిగాక ఫోన్ నంబర్లు మార్చుకున్నారు. ప్రస్తుతం తన తల్లి.. సవతి తండ్రితో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నట్లు కోరా చెప్పేది. తనకు జర్మనీ సహా దేశవిదేశాల్లో స్నేహితులున్నారంటూ ఫేస్‌బుక్ గ్రూపులో వీరభద్రరావును యాడ్ చేసింది. తమ స్నేహితులంతా ఫేస్‌బుక్ స్టోర్‌లో పెట్టుబడులు పెడుతూ భారీగా లాభాలు సంపాదించారని.. డబ్బుంటే ట్రేడింగ్ చేయాలని సలహానిచ్చింది. తొలుత నిరాకరించిన వీరభద్రరావు.. ఆ తర్వాత అంగీకరించడంతో కోరా ఫేస్‌బుక్ స్టోర్ పేరుతో ఒక లింకు పంపింది. అది ఓపెన్ కాకపోవడంతో ఏపీకే ఫైల్‌ను పంపింది. దీన్ని డౌన్‌లోడ్ చేయగానే అచ్చం ఫేస్‌బుక్ తరహా యాప్ వీరభద్రరావు ఫోన్‌లో ప్రత్యక్షమైంది. అందులోని స్టోర్‌లో వస్తువులు కొంటూ విక్రయిస్తూ లాభాలు గడించాలని చెప్పింది. సలహాల కోసం జర్మనీ స్నేహితురాలు బెల్లాతో మాట్లాడాలని ఆమె ఫోన్‌నంబర్ ఇచ్చింది. బెల్లా చెప్పినట్లు చేస్తూ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. సెప్టెంబరు 1 నుంచి డిసెంబరు 12 మధ్య క్రిప్టో వ్యాలెట్ ద్వారా మొత్తం రూ.2.36 కోట్లు పంపించాడు. ఈ యాప్‌లో లాభాలు వచ్చినట్లు చూపించినా డబ్బు విత్‌డ్రా అవకాశం ఇవ్వలేదు. కొన్ని నెలలపాటు పదేపదే అడిగినా లాభం, అసలు రెండూ ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన వీరభద్రరావు సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

# నీటి సంరక్షణకు

## 100 రోజుల యాక్షన్ ప్లాన్: సీఎం చంద్రబాబు




అమరావతి: నీటి సంరక్షణ – జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టనుంది. సోమవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో జరిగే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో యాక్షన్ ప్లాన్‌పై రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

నీటి పారుదల, అటవీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని ఆదేశించారు. జులై 10 నుంచి 14 వరకు.. పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సూచించారు. సాగునీటి సంఘాలే కేంద్రీకృతంగా ఈ కార్యక్రమాలు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు.

వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయడం సహా.. పూడికతీత పనులు చేపట్టాలన్నారు. గుర్రపు డెక్క తొలగించాలని.. చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన మేరకు చెక్ డ్యామ్‌లను రిపేర్లు చేయాలని.. కొత్త స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్రజాచైతన్యం, ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?:

అమరావతి: రాజధానిపై ఏం మాట్లాడుతున్నారో వైకాపా అధినేత జగన్‌కు కనీసం అర్థమవుతుందా? అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే రైతులు రాజధానికి స్వచ్ఛందంగా భూమిలిచ్చారని పేర్కొన్నారు.

"రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా..?. రాబోయే రోజుల్లో వైకాపాకు ప్రజలు పుట్టగతులు లేకుండా చేస్తారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తాన్ని అమరావతికి ఖర్చు పెడుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు" అని మంత్రి మండిపడ్డారు.

# అమరావతిపై కడుపు

## మంటతోనే జగన్ కొత్త నాటకం

**గత వైకాపా ప్రభుత్వం సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు మళ్ళీ రాజధానిపై మాట్లాడటం విడ్డూరమన్నారు.**

**సీఆర్‌డీఏ మ్యాప్‌ను గమనిస్తే చంద్రబాబు నాయుడు గారి అభివృద్ధి విజన్ ఏంటో అర్థమవుతుందని, అమరావతిపై ఉన్న అసూయతోనే జగన్ ఇలాంటి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.**

అమరావతి: అమరావతితో పాటు సీఆర్‌డీఏ పరిధి మొత్తం అభివృద్ధి జరుగుతుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. జగన్ 3 ముక్కలాట నాటకం అయిపోయిందని.. మావిగన్ మొదలైందని ఎద్దేవా చేశారు. స్పష్టంగా జీవో ఇచ్చినా.. సరిగా చూడకుండా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం చేశారా.. లేదా? అని నిలదీశారు.

వైకాపా హయాంలో ఏపీసీఆర్‌డీఏ అక్కర్లేదని జగన్ బిల్లు ఎందుకు పెట్టారన్నారు. "జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. అమరావతిపై ఉన్న కడుపు మంటతోనే కొత్త నాటకం ఆడుతున్నారు. కొత్త పేర్లు తీసుకొచ్చిన జగన్‌ను చూసి.. ప్రజలు నవ్వుకుంటున్నారు. సీఆర్‌డీఏ మ్యాప్ చూస్తే చంద్రబాబు విజన్ ఏంటో అర్థమవుతుంది" అని పట్టాభి అన్నారు.

అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు: ప్రత్తిపాటి

అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు అని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ముఠా తీరు మారలేదని విమర్శించారు. రాజధానిపై జగన్ చిమ్మే ప్రతి విషపు బొట్టు.. ఆయన పతనానికే అన్నారు. అమరావతిని బలపరిస్తేనే ప్రజల్లో ఉంటారని వైకాపా గ్రహించాలన్నారు.

# నాదర్‌గుల్ భూములు.. రేవంత్

## అధికారంలోకి వచ్చాకే కబ్జాలు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

"వైఎస్ డిక్లేర్ చేసిన ప్రభుత్వ భూములను కేసీఆర్ కాపాడితే.. రేవంత్‌రెడ్డి భక్షిస్తున్నారు. ఈ వివాదాస్పద భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. మా ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు కూడా సమర్థించింది. ప్రస్తుతం భూభారతిలోనూ ప్రభుత్వ భూములుగానే చూపిస్తోంది. వీటిని కేసీఆర్ హయాంలో ఎవరూ కబ్జా చేయలేదు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే కబ్జాలు మొదలయ్యాయి.

నాదర్‌గుల్ భూములను కాపాడేందుకు హైడ్రా ఎందుకు రావట్లేదు? లింగమయ్య గుట్ట సహా దాదాపు 100 ఎకరాల్లో గుట్టలు ఉన్నాయి. 12 ఎకరాలు ఉన్న లింగమయ్య గుట్ట తప్ప మిగతా అన్నీ కాజేశారు. ఈ కుంభకోణంలో సీఎం రేవంత్‌రెడ్డి వాటా ఎంత? పొంగులేటి కుటుంబంపై అధికారులు చర్యలు తీసుకుంటారా? అసెంబ్లీలో వ్యాఖ్యలకు సీఎం కట్టుబడి ఉంటే చర్యలు తీసుకోవాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం: ఎమ్మెల్యే మద్దిపాటి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 5 ద్వారకాతిరుమల.**

భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఆయన జయంతి పురస్కరించుకుని
ద్వారకాతిరుమల మండలం జాజులకుంట గ్రామ పంచాయతీ మలసానికుంట గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదివారం హాజరయ్యారు . ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికి, గజమాలతో సత్కారం చేశారు.అనంతరం విగ్రహావిష్కరణ చేసే పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కేవలం చదువు ఒక్కటే ఆయుధమని తద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి చెందచ్చని దానికి నేనే ప్రత్యక్ష ఉదాహరణమని అన్నారు. మహనీయుల త్యాగఫలమే, స్వేచ్ఛయుత వాతావరణంలో,
మనం సమాజంలో జీవించగలుగుతున్నామన్నారు.ఏప్రిల్ నెల అంటే నాకు ఎంతో ఇష్టమని, మహనీయులు మహానుభావులు జన్మించిన నేలని వారిని స్మరించుకునే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ





కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , మాజీ ఎంపీపీ రాజమండ్రి పార్లమెంటు అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య , మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి , సొసైటీ చైర్మన్లు లుపోలిన శ్రీనివాసరావు , బొబ్బ రాము , మాసిరెడ్డి హరిబాబు , అక్కిశెట్టి సుధాకర్ , రేగంటి రాంబాబు , జడ్పిటిసి సభ్యులు శామ్యూల్ , మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గోపాలపురం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరమల్ల అనిల్ , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ , నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలాజీ ,మండల ఎస్సీ ప్రధాన కార్యదర్శి ఊర్ల శ్రీను,మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కంతేటి ఏసు , సొసైటీ డైరెక్టర్ ప్రతాపనేని సూరిబాబు , గ్రామ పార్టీ అధ్యక్షులు సాయిల రమేష్ , గ్రామ పార్టీ నాయకులు ,ప్రతాపనేని సుధీర్ ,మేడవరపు ప్రవీణ్ ,కలకొండ శ్రీను , కొండేపూడి వెంకటేశ్వర రావు,బూత్ ఇంచార్జికునపము వెంకటేశ్వర రావు, కొండేపూడి పెద్ద వెంకటేశ్వర రావు , గ్రామ మహిళలు ,ప్రజలు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంతో జాతీయ సర్వోదయ శిక్షణా శిబిరం






**జనసముద్రం న్యూస్, సేవాగ్రాం,,(విశాఖపట్నం బ్యూరో),ఏప్రిల్6,**

సర్వోదయ శిక్షణా తరగతులు మహారాష్ట్ర సేవాగ్రాం లో మొదలయినవి,,దేశంలోని 15రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు,,శిక్షణ తరగతుల యొక్క కార్యాచరణను సర్వోదయ జాతీయ నాయకులు అవినాష్ కక్కడే వివరించారు,,అంశాల వారీగా, రంగాల వారిగా, సంఖ్యల వారిగా,గ్రూపులను విభజించి ఆయా విభాగాలకు ఆర్మీ చౌదరి,ప్రసాద్ రాజ్, తదితరులు నుగ్రూపు లీడర్లు ను నియమించారు,,మధ్యప్రదేశ్ రాష్ట్ర సర్వోదయ సభ్యుడు ఇష్టాక్ సర్వోదయ గీతం ,, జై జగత్ ,,గీతాన్ని ఆలపించారు,,అనంతరం అలిఫా, భూపేష్,భారత్ జూడో గీతాన్ని ఆలపించారు,,అనంతరం బాంబే సర్వోదయ నాయకులు అభిషేక్ భాయ్ ప్రసంగించారు,విజయ్ దామలే,ప్రసంగించారు,అనంతరం ముఖ్య అతిధి ఉత్తర్ ప్రదేశ్ రైతు నాయకుడు రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ సేవాగ్రాం ఆశ్రమాన్ని దేశనాయకులు అందరూ సందర్శించారు,,అని చెప్పారు,,రాజీవ్ భాయ్ ,,దేశ్కి శాన్ నౌజవాన గీతాన్ని ఆలపించారు,,అనంతరం కర్ణాటక సర్వోదయ నాయకులు ప్రశాంత్ ప్రసంగించారు,,ప్రశాంత్ గుర్జార్, హామ్ వో లాగ్ ఐస హై,సర్వోదయ పరివర్తన గీతలను ఆలపించారు,, ఈ కార్యక్రమం సందర్భముగా రాజమండ్రి సర్వోదయ నాయకులు,ఇండెక్స్ సంస్థ చైర్మన్ కంపాలా శేషు బాబు 119జాగ్జీవన్ రామ్ జన్మదినం సందర్భముగా ఘననివాలులు అర్పించారు,,వ సందర్భముగా శేషు మాట్లాడుతూ అపర చాణక్యుడు , అనగారీన వర్గాల ఆశాజ్యోతి ,అని చెప్పారు,సమానత్వం లేని స్వేచ్ఛ అర్థరహితం శ్రమకు గౌరవం దక్కని దక్కని చోట గౌరవం ,,శూన్యం అని బాబు జగజీవాన్ రామ్ పిలుపు ఇచ్చారు అని చెప్పారు,,మధ్యానం నుంచి జరిగిన సర్వోదయ శిక్షణ కార్యక్రమంలో అరవింద్ ముఖ్యవక్తగా పాల్గొన్నారు,,


# స్మశాన భూమిని వదలని ఆక్రమణదారులు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 5**

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం కొమ్ముగూడెం గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్క్ ఎదురుగా ఉన్న ఎస్సీ కాలనీ హిందూ స్మశాన వాటికగా వారు ఉపయోగించుకోవడం జరుగుతుంది.కొంతమంది ఈ హిందూ స్మశాన భూమి చుట్టూ ఉన్న సరిహద్దుదారులు ఈ భూమిని ఆక్రమించుకున్నారని ద్వారకాతిరుమల మండల రెవెన్యూ అధికారులకు మరియు ఏలూరు జిల్లా కలెక్టర్ వారికి పలుమార్లు ఈ హిందూ స్మశాన భూమిని (సర్వేనెంబర్: 128/1 లో ఉన్న 1.08 సెంట్లు) భూమిని సర్వే చేసి సరిహద్దులను చూపి రాళ్లు పాతించమని ఏలూరు జిల్లా కలెక్టర్ వారిని పి. జి .ఆర్ .ఎస్ ఫిర్యాదు ద్వారా కోరడం జరిగింది, ఏలూరు జిల్లా కలెక్టర్ వారు సర్వే చేయమని దిగువ అధికారులను కోరడం జరిగింది అయినా ద్వారకాతిరుమల రెవిన్యూ అధికారులు సర్వే చేయకపోవడంతో జన సముద్రం పత్రికలో జనవరి 28వ తేదీన "సర్వేకి నోచుకోని ఎస్సీ హిందూ స్మశాన వాటిక"అనే శీర్షికను ప్రచురించడం జరిగింది, తదుపరి ద్వారకా తిరుమల రెవిన్యూ అధికారులు



సదరు గ్రామంలో గల ఎస్సీ హిందూ స్మశాన వాటిక ఆక్రమణదారులు ఆక్రమించుకున్నారని సదరు విషయమై ద్వారకాతిరుమల రెవిన్యూ అధికారి వారికి ది 12.08.2024 మరియు 03.11.2025వ తేదీలలో ఫిర్యాదు చేసియున్నారని, ఫిర్యాదు విషయమై గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయరు, ద్వారకాతిరుమల వారులతో కలిసి క్షేత్రస్థాయి విచారణ చేయడమైనది, సదరు భూమి గ్రామ రెవెన్యూ రికార్డు ఎఫ్ ఎల్ ఆర్ దాఖలా మరియు అడంగల్ ప్రకారంగా సదరు భూమిని ఫిర్యాదుదారుల సమక్షంలో గ్రామ సర్వేయరు సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించడమైనది స్మశాన భూమి తూర్పు వైపు మరియు దక్షిణం వైపు సరిహద్దు ఆక్రమణదారులు కొంత ప్రహరీ గోడ, సి సి రోడ్డు మరియు మట్టి రోడ్డు ఆక్రమణలో కలదని కావున సదరు ఫిర్యాదుదారునికి ఎండార్స్మెంట్ ద్వారా తెలియపరచడం జరిగింది. గ్రామ ఎస్సీ కాలనీ గ్రామస్తులందరూ ఆక్రమణలను తొలగించమని


ప్రజా సమస్యల పరిష్కార వేదిక(PGRS)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సమాధాన /పరిష్కార పత్రము
ఏలూరు జిల్లా
Roc.No. 348 /2026(B)
అర్జీ నం:ELR202601191350
తేది :01.04.2026

ద్వారకాతిరుమల ఉన్నతాధికారులను మరియు గౌరవ తెలుగుదేశం పార్టీ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుని ఈ ఎస్సీ హిందూ స్మశాన వాటిక చుట్టూ ఫినిషింగ్ కంచెను,వాటర్ ట్యాంక్ సదుపాయాలను ఏర్పాటు చేయించమని ద్వారకాతిరుమల ఎస్సీ కాలనీ వారందరూ కోరడం జరిగింది.

# ఆదర్శమూర్తి శ్రీరాముడు. గడికోట శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5**

లక్కిరెడ్డిపల్లె మండలం పాలెంగొల్లపల్లె గ్రామం బురుజుపల్లెలో జరిగిన సీతారాముల కళ్యాణంలో వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి కష్టాలెన్ని ఎదురైనా ధర్మాన్ని విడిచిపెట్టని శ్రీరామచంద్రుడిని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు .లక్కిరెడ్డిపల్లె మండలం పాలెంగొల్లపల్లె గ్రామం బురుజుపల్లెలోనిరామాలయంలో శ్రీరామనవమి సంధర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణం లో శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు స్వాగతం పలికి ఆయన చేత పూజలు గావింపచేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సంధర్భంగా



శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలు, సంక్షోభాలు ఎదురయినప్పుడు వాటికి భయపడి పారిపోకుండా ఎలా విజయాలు సాధించవచ్చో శ్రీరామచంద్రుడు లోకానికి చాటి చెప్పారన్నారు.జగత్తుకు కళ్యాణ సంస్కృతిని నేర్పిన జంట సీతారాముల జంట అని అన్నారు.శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# సీతరామపురం లో బాబు జగ్జీవన్ రావు జయంతి







**నరసాపురం ఏప్రిల్ 05 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నరసాపురం మండలం సీతారాంపురం గ్రామం నార్త్ లో బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఘన నివాళులు ఈరోజు మహానేత, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ కేంద్ర మంత్రివర్యులు బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రావు దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు.
స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన పాత్రతో పాటు, కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో దేశ అభివృద్ధికి చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను పాటిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, ఆకన సుబ్రహ్మణ్యం, దొంగ శ్రీరామచంద్రుడు, అడబాల నాగ మురళి కృష్ణ, జంపన జగన్నాధ రాజు, మెర్సీ, సుబ్బలక్ష్మి, రోజారాణి, వంగలపూడి యేసయ్య, మెరిపి మోజేష్, శేఖర్, తిరుమాని హేమంత, నాగిడి రాంబాబు, కార్యకర్తలు కలిసి బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 5, 2026:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై



జ్యోతి ప్రజ్వలన చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధానిగా, వివిధ పదవులలో పని చేసి డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రజలను సంఘటిత పరుస్తూ పోరాడారని తెలిపారు. కేంద్ర వ్యవసాయ, కార్మిక, ఆహారం, ఉపాధి పునరావాసం, రవాణా తంతి తపాలా, రైల్వే, రక్షణ శాఖల క్యాబినెట్ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. 100 సంవత్సరాల తరువాత



పరిస్థితులను ముందే గ్రహించి రచించిన పుస్తకాలతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, వర్ణ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక సమానత్వం ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని తెలిపారు. మహనీయులు ఆచరించిన సన్మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని, భావితరాలకు మహానుభావుల జీవిత చరిత్రలు తెలిసేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**ఎమ్మెల్యే నెలవల. విజయ శ్రీ**

**నెల్లూరు(నాయుడుపేట) ఏప్రిల్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

భారత మాజీ ఉపరాష్ట్రపతి, స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా ఎమ్మెల్యే విజయ శ్రీ గుర్తు చేశారు. ఆమె ఆదివారం నాయుడుపేటలో ఏర్పాటుచేసిన 119వ జయంతి వేడుకలో పాల్గొని, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆనాడు దళిత జనం అభ్యున్నతి కోసం ఆయన చేసిన ఎన్నో పోరాటాలు, సామాజిక సమానత్వం కోసం ఆయన కృషి చిరస్మరణీయమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు భూమి పూజతోపాటు శంకుస్థాపన గావించారు. మన జాతి కోసం



ఎన్నో సామాజిక పోరాటాలు చేపట్టిన నాయకుని మరచిపోకూడదని గుర్తు చేశారు. ఆనాడే మన దళిత నాయకుడు భారత దేశ ఉప రాష్ట్రపతి దక్కించుకోవడం ఆయన నిజాయితీకి ఇచ్చిన గుర్తింపేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యం టిడిపి నేతలు దళిత నాయకులు హాజరయ్యారు.

# త్యాగాలకు,పోరాటాలకు కేంద్రంగా పనిచేసే సిపిఐ పార్టీని ఆదరించండి

**•జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 05(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ, సిపిఐ పార్టీ త్యాగాలకు, పోరాటాలకు కేంద్రబిందువుగా నిలిచిందని తెలిపారు.భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలని, సమసమాజం నెలకొల్పాలని సిపిఐ పార్టీ ప్రారంభం నుంచే పోరాటాలు,సాగించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై పోరాటంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు జైలు శిక్షలు అనుభవించడంతో పాటు ఉరిశిక్షలు కూడా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.స్వాతంత్ర్యం అనంతరం బ్యాంకుల జాతీయాకరణ, ఎల్ఐసీ, రోడ్లు, రైల్వేలు వంటి ప్రభుత్వ రంగ సంస్థలు బలోపేతం కావాలని సిపిఐ పోరాటం సాగించిందన్నారు. భూ సంస్కరణల కోసం, "దున్నేవానికి భూమి" నినాదంతో లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర సిపిఐదని తెలిపారు.తెలంగాణలో నైజాం పాలనలో ప్రజలు తీవ్ర దోపిడీకి గురయ్యారని, అప్పుడు సిపిఐ పార్టీ నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని




స్వాధీనం చేసుకుని 3000 గ్రామాలను విముక్తి చేసినట్లు తెలిపారు. ఈ పోరాటంలో సుమారు 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు బలిదానం చేశారని పేర్కొన్నారు.
కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు, నల్లధనం, ఉద్యోగాల కల్పన, ధరల నియంత్రణ వంటి అంశాల్లో ప్రజలను మోసం చేసిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు భారీ రాయితీలు ఇచ్చి, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు.దేశంలో నిరుద్యోగం పెరిగి, రైతులు, కూలీల జీవితం దుర్భరమైందని, ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం వంటి రంగాలు పేదలకు అందని ద్రాక్షగా మారుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను త్వరగా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.రానున్న రోజుల్లో సిపిఐ పార్టీ చేపట్టే ప్రజా ఉద్యమాలకు ప్రజలు సహకరించి విరాళాలు అందించాలనిపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మండల కార్యదర్శి శనగరపు రాజ్ కుమార్, కామెర వెంకటరమణ, నిమ్మల మనోహర్, తండముండయ్య, మద్రి విజయ్, సర్పంచ్ కర్రె లక్ష్మి, సూర మొగిలి మాధవరావు, గడ్డం లలిత, కర్రె రాజుతదితరులు పాల్గొన్నారు.ఇట్లు,శనగరపు రాజ్ కుమార్,సిపిఐ మండల కార్యదర్శి, ఎల్కతుర్తి.

# బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**మొగల్తూరు ఏప్రిల్ 5 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో 216 ను ఆనుకుని వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ బండ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తి కానుకలు మొక్కుబడులు చెల్లించుకున్నారు . భక్తులు ఉదయం 6 గంటల నుంచి ఆలయానికి పోటెత్తినంతో ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



# మాత్స్య కారులకు అండాగా కూటమి ప్రభుత్వం.

•ఎమ్మెల్యే. పాశిం. సునీల్ కూర్

**నెల్లూరు, (గూడూరు)ఏప్రిల్ 5. జనసముద్రం జిల్లాప్రతినిధి**



మత్స్యకారులకు అత్యాధునిక బొట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణం లోని గమల్లపాళెంలోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులకు అత్యాధునిక బొట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. దుగరాజపట్నంలో ఉన్న మూడు బొట్లు మరమ్మతులకు గురయ్యాయి..

బొట్ల విషయంలో బీదా మస్తాన్ రావు పై అసత్య ఆరోపణలుచేశారు..తెలుగుదేశం ప్రభుత్వం మత్సకారులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గూడూరు నియోజకవర్గం లో సుమారు 4 కోట్లరూపాయలుమత్సకారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుండి రూ.20,000కు పెంచడం, ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు బీమా పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. పొరుగు రాష్ట్రాల బోట్ల అక్రమ వేటను అడ్డుకోవడానికి ప్రత్యేక గస్తీని ఏర్పాటు చేస్తూ, స్థానిక జాలర్ల రక్షణకు ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నెల్లూరు, ప్రకాశం వంటి తీర ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల బోట్ల అక్రమ చొరబాటును అడ్డుకోవడానికి హై-స్పీడ్ గస్తీ బోట్ల ఏర్పాటుచేశారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ద్వారా ఉపాధి కల్పన, తీర ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడం మరియు వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రంలో నీలి విప్లవాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి మత్స్యకారుడిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. చేపల పెంపకం, విక్రయాల్లో మహిళలకు 60 శాతం సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. మత్స్యకారులంతా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు.

మత్సకారుల సమస్యలపై స్పందించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అయనతెలిపారు. మోడీ,పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్ ఆధ్వర్యంలో మత్సకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. టీడీపీ కి వస్తున్న ఆదరణ చూసి బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. గత వైసీపీ పాలనలో మత్స్యకారుల అభివృద్ధి కి చేసినది ఏమీలేదు, నియోజకవర్గం లో మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిల్లుచెంచు రామయ్య, పట్టణ టీడీపీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, అబ్దుల్ రహీం, పట్టాభి రామిరెడ్డి, మల్లికార్జున, రవీంద్ర రెడ్డి, సురేంద్ర తదితరులు ఉన్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 5:**






స్థానిక హరిత హోటల్ వేదికగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఒంటిమిట్ట మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని, మండల ప్రధాన కార్యదర్శి కత్తి జగదీష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ శిక్షణ తరగతులకు మండలంలోని సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రముఖుల ప్రసంగాలు - అంశాల విశ్లేషణ:ఈ కార్యక్రమం వివిధ విడతలుగా సాగింది, ఇందులో పలువురు కీలక నేతలు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు:బిజెపి పార్టీ చరిత్ర: జిల్లా కార్యదర్శి సమ్మెట నరేందర్ రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం, సిద్ధాంతాలు మరియు పార్టీ ప్రయాణంపై సంపూర్ణ విశ్లేషణ చేశారు. పార్టీ కార్యక్రమాలు: రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన జెండా, చేరువ, జనతా వారధి, మనసులో మాట అనే నాలుగు ముఖ్య కార్యక్రమాల లక్ష్యాలను వివరించారు. సైద్ధాంతిక భూమిక: ఒంటిమిట్ట కండ కార్యవాహక వేణుగోపాల్ రాజు పార్టీ యొక్క సైద్ధాంతిక పునాదులు మరియు సామాజిక బాధ్యతపై సంక్షిప్తంగా ప్రసంగించారు. ఎస్ ఐ ఆర్ తోట శ్రీనివాస్ ధీరజ్ గారు స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ యొక్క ఆవశ్యకతను, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఇది ఎలా తోడ్పడుతుందో పరిపూర్ణంగా వివరించారు. సోషల్ మీడియా ప్రాముఖ్యత: ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ఏ విధంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయుధంగా మారుతుందో సునీత నారాయణ వర్మ వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు మరియు వాటి లబ్ధిని ప్రజలకు ఎలా చేరవేయాలనే అంశంపై తుమ్మలూరు హరిప్రసాద్ వివరణాత్మక ప్రసంగం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలపై పూర్తి అవగాహన కల్పించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఎలా పని చేయాలనే దానిపై స్పష్టమైన దిశానిర్దేశం లభించింది. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి : డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 5;**



భారతదేశ తొలి దళిత మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ సేవలు మరువలేనివని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద బిజెపి మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

జోహార్ బాబు జగ్జీవన్ రామ్ కొనసాగిద్దాం.. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు అని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. దళితుల, అణగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యున్నత కోసం కృషిచేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన యొక్క జీవితాన్ని,కృషి, పట్టుదలను యువత ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవలందించాలని కోరారు.

ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాచర్ల నియోజకవర్గం మాజీ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య మాట్లాడుతూ భారతదేశ సంస్కృతికి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని భారత దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి పల్లెలను అభివృద్ధి పథంలో నడిపించిన మహా నాయకుడు బాబు జగ్జీవన్ రావ్ అని ఆయన సేవలను కొనియాడారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ దేశభక్తుడు సంఘసంస్కర్త రాజకీయ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలు అభినందనీయం అన్నారు. దళితుల కోసం ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన మహా నాయకుడు బాబు జగజీవన్ రామ్ అని బిజెపి నాయకులు దర్శి కుమార్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఐక్యంగా జరుపుకోవడం సంతోషం గా ఉందని బిజెపి మాచర్ల పట్టణ ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి ఈశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పల్నాడు జిల్లా యువ నాయకులు గొబ్బూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు.

•.మాట్లాడుతున్న లింగంగుంట్ల. రాములు.

•అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవన్ రామ్.

**జన సముద్రం న్యూస్ ,ఏప్రిల్ 5 పుల్లల చెరువు.**






సామాజిక న్యాయం, సమానత్వాని కి ప్రతీకగా నిలిచిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ యువత ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పుల్లల చెరువు లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సభలు పలువురు వక్తలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. భారత రాజకీయాల్లో నే కాకుండా,వెనుకబడిన వర్గాల హక్కుల సాధనలోఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ఈ సందర్భం వైసిపి ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు లింగంగుంట్ల. రాములు మాట్లాడుతూ, అణగారిన. వర్గాలకోసం ఆజన్మాంతం శ్రమించిన ధీశాలి బాబు జగజ్జీవన్ రామ్ అని,సామాజిక సమానత్వాని కి ఆయనే పునాది వేశారని కొనియాడారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాబుజి,నాటి కాలంలో ఉన్న అస్పృశ్యత,వివక్ష వంటి సామాజిక రుగ్మతలను పారదోలేందుకు విద్యార్థి దశనుంచే ధైర్యంగా ఎదుర్కొని జన చైతన్యం తె చ్చిన గొప్ప సంస్కర్త అన్నారు. ఐదు దశాబ్దాలు పార్లమెంటేరియన్ చట్టసభల్లో తన ముద్ర వేశారని ఆయన గుర్తు చేసారు. దేశాభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడమే కాదని,సమాజంలోని చివరి వ్యక్తి కి కూడా సమాన గౌరవం అవకాశం లభించడమేనని నమ్మిన బాబుజి ఆశయాలను ముందుకు తిసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా యువత వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపు నిచ్చారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యం తో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. యువత సామాజిక బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బడిపాటి. ఓబులు, వెంకటేశ్వర్లు, బడిపాటి. మరియదాసు, బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా గాంధీ పార్క్… అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు

**మార్కాపురం ఏప్రిల్ 5 (జన సముద్రం న్యూస్)**



మార్కాపురం పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీ మున్సిపల్ పార్క్ అపరిశుభ్రంగా మారడంపై కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి పార్క్‌ను పరిశీలించిన ఆయన, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

పార్క్‌లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు మందుబాటిల్లు, డిస్పోజల్ గ్లాసులు, చాయ్ కప్పులు, పాతబట్టలు, జంతువుల విసర్జనలతో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ప్రజలు విశ్రాంతి తీసుకునే పార్క్ ఈ విధంగా ఉండడం సరికాదన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ భారత్ అభియాన్ లక్ష్యాలు ఇక్కడ అమలు కావడం లేదని విమర్శించారు. గాంధీ పార్క్ కూడా స్వచ్ఛ భారత్ పరిధిలోకి రాదా అని ప్రశ్నించారు.

పార్క్ పరిశుభ్రతపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇమ్రాన్, షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం వలి, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



అమడగూరు మండల కేంద్రంలోని బాలుర హాస్టల్ లో వీ=రా మండల అధ్యక్షుడు యనమల. గంగులప్ప అధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు,తొలి దళిత భారత మాజీ ఉప ప్రధాన మంత్రి,భారతరత్న డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ గారి 119 వ జయంతి సందర్భంగా జగ్జీవన్‌రామ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల యస్ఐ గోపాల కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా యస్ఐ గోపాల కృష్ణ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని,దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి చేసి,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు దండు. ఉత్తప్ప,గౌరవ సలహాదారు రామాంజినేయులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాబు జగజ్జీవన్ రావు కి భారతరత్న ఇవ్వాలి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 5;**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం దగ్గర ఆయనకు నివాళులర్పిస్తూ దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల వాళ్ల కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త, భారత దేశ స్వాతంత్ర సమరయోధుడు, రాజకీయ నాయకుడు, రాజకీయ విశ్లేషకులు, దళితుల అభ్యుదయం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్. 1908న ఏప్రిల్ 5న బీహార్ లోని భోజ్ పురి జిల్లా చాంద్వాలో జన్మించాడు. ఆయన చిన్నతనంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. 30 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రి పదవులు చేయటం జరిగింది. కార్మిక శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా ఆయన పనిచేయడం జరిగింది. ఆయన 119వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావుకు. భారతరత్న ఇవ్వాలని కోరుతూ ఆశిస్తున్నాము.. ఈ కార్యక్రమంలో. మాచర్ల చిన్న,మాచర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి వివాహానంతర వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు .


**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



ఖమ్మంలోని వైఎస్ఆర్ కాలనీ రోడ్, గ్రీన్ హిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క -- నందిని దంపతుల కుమారుడు సూర్య విక్రమాదిత్య -- సాక్షి ల వివాహానంతర రిసెప్షన్ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వధూవరులకు శు భాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

# అమ్మవారి జాతర మహోత్సవం లో పొత్తూరి రామరాజు

**మొగల్తూరు ఏప్రిల్ 05 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**





మొగల్తూరు మండలం లో శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంత ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై మాట్లాడి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, నాని, పాల రాంబాబు, మన్నే నరసింహరావు, వెలిది పుల్లారావు, తిరుమాని హేమంత్, నాగిడి రాంబాబు తదితర నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు.

## నావజ్ వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5**

లక్కిరెడ్డిపల్లె పి జి ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వైఎస్ఆర్ సిపి యువనాయకుడు నవాజ్ వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మరియు సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నవాజ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



# ప్రతిదీ ప్రేమ కాదు కానీ.. త్రిష పోస్టు

సినిమాలకు అతీతంగా నటి త్రిష (ఱతీఱంష్ట్రు ఖతీఱంష్ట్రఖుఱ) కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఓ నటుడితో కలిసి వేడుకకు వెళ్లడం తమిళనాడు రాజకీయాల్లోనూ చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో ఎన్నో రూమర్లు వచ్చాయి. ఊహాగానాలు ఇంకా వస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రేమకు సంబంధించిన ఓ కోట్‌ను త్రిష పోస్టు చేశారు. "ప్రతిదీ ప్రేమ కాదు. కానీ, ప్రేమ లేకపోతే దేనికీ అర్థం లేదు" అని ఉన్న ఫొటోను షేర్ చేస్తూ 'ఫ్యాక్ట్' (వాస్తవం) అని పేర్కొన్నారు.సినిమాల విషయానికొస్తే.. త్రిష రెండు దశాబ్దాలకుపైగా హీరోయిన్‌గా రాణిస్తుండటం విశేషం. సూర్య సరసన నటించిన 'కరుప్పు' (తెలుగులో వీరభద్రుడు) మే 14న విడుదల కానుంది. చిరంజీవితో కలిసి నటించిన 'విశ్వంభర' రిలీజ్‌కు సిద్ధమవుతోంది. మోహన్‌లాల్‌తో కలిసి యాక్ట్ చేసిన 'రామ్' మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

# వారిపై చర్యలు తీసుకుంటాం

## - 'ఫౌజీ' టీమ్ వార్నింగ్



ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఫౌజీ' ఇందులో హీరో లుక్ ఏవిధంగా ఉంటుందో తెలియజేసే విధంగా ఇటీవల కొన్ని ఫొటోలు ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ప్రస్తుతం అవి నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం కీలక ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారికి వార్నింగ్ ఇచ్చింది."మా సినిమా సెట్స్ నుంచి లీకైన ఫొటోలను ఆన్‌లైన్ వేదికగా కొన్ని ఖాతాలు సర్క్యులేట్ చేస్తున్నాయనే విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్న వారికి ఇదొక వార్నింగ్. అనధికారిక కంటెంట్‌పై ఫిర్యాదు చేస్తాం. చర్యలు కూడా తీసుకుంటాం. ఇలాంటి లీకులు మా వర్క్‌ను దెబ్బతీస్తున్నాయి. వెండితెర వేదికగా ఒక అద్భుతాన్ని మీకు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. మీ ఎదురుచూపులకు తగిన ఫలితాన్ని అందిస్తాం. కాబట్టి, దయచేసి ఇలాంటి లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేయకూడదని కోరుతున్నాం" అని చిత్రబృందం పోస్ట్ పెట్టింది.దర్శకుడు హను రాఘవపూడి సైతం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "మీకు ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఒక విశేషమైన కంటెంట్‌ను అందించేందుకు మేమంతా ఎంతో శ్రమిస్తున్నాం. ఇదే మా విన్నపం. లీక్స్‌తో ఆ మ్యాజిక్‌ను పాడు చేయకండి" అని కోరారు.'ఫౌజీ' విషయానికి వస్తే.. 1940ల నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. ఇమాన్వీ కథానాయిక. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది.

# నిజమేనా.. నే విన్నది!



కొత్త ప్రతిభను ప్రోత్సహిస్తూ.. హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటించిన ఈ సినిమాని వి.మునిరాజు తెరకెక్కించారు. ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. "నిజమేనా నే విన్నది నిజమేనా.. నువ్వు పలికిన ఆ మాటే పొరబడి విన్నానా" అంటూ సాగిన ఈ పాటకు వంశీకాంత్ రేఖన స్వరాలు సమకూర్చగా.. సనరే సాహిత్యమందించారు. జయశ్రీ పల్లెం ఆలపించారు. "ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే పీరియాడిక్ ఎంటర్‌టైనర్. కచ్చితంగా అందరూ మెచ్చేలా ఉంటుంది" అని చిత్ర బృందం తెలి పింది.

# ధనుష్‌లో మా నాన్నను చూసుకున్నా..

## నయనతార భర్త కీలక వ్యాఖ్యలు



హీరో ధనుష్ ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు నటి నయనతార భర్త, దర్శకుడు విఘ్నేశ్ శివన్. ధనుష్ అంటే తనకెంతో గౌరవమన్నారు. ఆయనలో తన తండ్రిని చూసుకున్నానని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. "నాకు ధనుష్ అంటే చాలా ఇష్టం. జులై 28 ఆయన పుట్టినరోజు. యాదృచ్ఛికంగా అదే రోజు మా నాన్న చనిపోయారు. దానివల్ల ధనుష్‌లోనే నాన్నను చూసుకున్నా. ప్రస్తుతం ఈస్థాయిలో ఉన్నానంటే, ఇలాంటి జీవితాన్ని గడుపుతున్నానంటే దానికి ముఖ్య కారణం ఆయనే. 'వి.ఐ.పి' షూట్ సమయంలోనూ రెండేళ్లు ఆయనతోనే ఉన్నా. ఆయన తిన్నాకే తినేవాడిని. ఒకప్పుడు మా మధ్య అంతటి అనుబంధం ఉండేది. కాకపోతే ఇప్పుడు ఆ స్నేహం లేదు. అందుకు నేనెంతో సిగ్గుపడుతున్నా. ఇద్దరు వ్యక్తుల మధ్య ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకోవచ్చు. కానీ అలాంటిది ఏమీ జరగలేదు. దూరం ఎందుకు వచ్చిందో తెలియడం లేదు" అని విఘ్నేశ్ శివన్ అన్నారు.
అనంతరం 'పోడాపోడి' రిలీజ్ వివాదంపై స్పందించారు. "'పోడాపోడి' రిలీజ్ విషయంలో ఎన్నో సమస్యలు వచ్చాయి. రిలీజ్ డేట్ ప్రకటించడం.. ఏదో ఒక సమస్య తలెత్తడం.. సినిమా వాయిదా వేయడం.. ఇదే రిపీట్ అయింది. చివరకు నవంబర్ 12న విడుదల చేశాం. అదే రోజు విజయ్ నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'తుపాకీ' విడుదలైంది. ఇంటర్వెల్ ఫైట్‌లో విజయ్ 12మందిని షూట్ చేశారు. నిజం చెప్పాలంటే అది 13. సినిమాలో 12 మంది కనిపిస్తారు. ఆ కనిపించని మరో వ్యక్తి నేనే. 'తుపాకీ' విడుదలైన రోజే మా సినిమా కూడా విడుదల చేయడంతో మా సినిమా ఆడలేదు. ఆ సినిమా తర్వాత నా పరిస్థితి తారుమారైంది. నా ఫోన్ కాల్స్ కూడా ఎవరూ ఎత్తలేదు. ఎంతో బాధ అనిపించింది" అని చెప్పారు.

**ధనుష్‌తో వివాదం ఏమిటంటే:**

నయనతార హీరోయిన్‌గా నటించిన 'నానుమ్ రౌడీ దాన్' చిత్రానికి ధనుష్ నిర్మాత. విఘ్నేశ్ శివన్ దర్శకుడు. ఆ సినిమా షూటింగ్‌లోనే నయన్ - విఘ్నేశ్ ప్రేమలో పడ్డారు. కొన్నేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నారు. వీరి ప్రేమ, పెళ్లిని చూపిస్తూ 'నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్' పేరుతో ఒక డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. అందులో 'నానుమ్ రౌడీ దాన్' సన్నివేశాలు ఉపయోగించారు. దీనిపై ధనుష్ టీమ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. నిర్మాత, నిర్మాణ సంస్థ పర్మిషన్ లేకుండా సన్నివేశాలు ఉపయోగించడం తప్పని పేర్కొంటూ దావా వేసింది. ఈ క్రమంలోనే నయనతార బహిరంగ లేఖ రిలీజ్ చేశారు. డాక్యుమెంటరీ ట్రైలర్‌లో మూడు సెకన్ల సీన్స్ ఉపయోగించినందుకు పరిహారంగా ధనుష్ రూ.10 కోట్లు డిమాండ్ చేశారని తెలిపారు. ఈ వివాదం జరిగినప్పుడు విఘ్నేశ్ శివన్ సైతం ధనుష్ తీరును తప్పుబడుతూ ఇన్‌స్టాలో పోస్టులు పెట్టి డిలీట్ చేయడం చర్చకు దారి తీసింది. ఈనేపథ్యంలోనే తాజాగా ధనుష్‌ని ఉద్దేశిస్తూ విఘ్నేశ్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి.

# 15 ఏళ్ల వయసులో అశ్లీల సైట్‌లో నా ఫొటో: జాన్వీకపూర్

డీప్ ఫేక్ కారణంగా 15 ఏళ్ల వయసులో తనకొక చేదు సంఘటన ఎదురైందని నటి జాన్వీకపూర్ తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపారు. అశ్లీల వెబ్‌సైట్‌లో తన మార్ఫింగ్ ఫొటో చూసి షాకైనట్లు చెప్పారు."దీనిని డీప్ ఫేక్ అంటారో లేదో నాకు తెలియదు కానీ, 15 ఏళ్ల వయసులో నాకు అలాంటి ఘటనే ఎదురైంది. అశ్లీల వెబ్‌సైట్‌లో ఎవరో నా ఫొటోను అప్‌లోడ్ చేశారు. అప్పుడు నేను స్కూల్‌లో చదువుకుంటున్నా. ఓసారి అశ్లీల వెబ్‌సైట్‌లో నా ఫొటో చూసినట్లు తెలిసిన వారు చెప్పారు. ఆక్షణం నాకేం అర్థం కాలేదు. నేనెంతో బాధపడ్డా. సోషల్‌మీడియాలో నైతికత లేదని అర్థమైంది. ఇలాంటి మూల్యం చెల్లించుకోక తప్పదని భావించా" అని జాన్వీకపూర్ అన్నారు.
"డీప్ ఫేక్ కారణంగా ఇప్పటికీ సమస్యలు ఎదుర్కొంటున్నా. దీనివల్ల నాకు ప్రశాంతత లేకుండా పోయింది. కొన్నిసార్లు అధికారిక న్యూస్ పేజీలు కూడా నా ఏఐ ఇమేజ్‌లను ఒరిజినల్ అనుకుని వాడేస్తుంటాయి. ఆ ఫొటోలు చూసి షాకవుతుంటా. ఆయా ఫొటోలు నేనే అధికారికంగా షేర్ చేసినట్లు ప్రచారం జరుగుతుంటుంది. దీనివల్ల వర్క్ లైఫ్‌లో సమస్యలు కూడా వస్తుంటాయి. ఈ డీప్‌ఫేక్ వల్ల పడుతున్న బాధను బయటకు వచ్చి చెప్పాలని ఉంటుంది. కాకపోతే నాకంత వాయిస్ లేదని అనిపిస్తుంటుంది" అని ఆమె వివరించారు. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆమె 'పెద్ది' కోసం వర్క్ చేస్తున్నారు.



# రైస్ మిల్ రాజు కథ



"నిజ జీవిత సంఘటనల ఆధారంగా.. మనసుల్ని తాకే కథతో రూపొందుతున్న చిత్రం 'రాయవలస'" అన్నారు రాధిక జయంతి. ఆమె దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాతో కార్తిక్ జయంతి కథానాయకుడిగా పరిచయమవుతున్నారు. జె.గోపీకృష్ణ నిర్మాత. శ్రీషా నూలు కథానాయిక. అన్నపూర్ణమ్మ, జయప్రకాశ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను శనివారం విడుదల చేశారు. "ఓ రైస్ మిల్ యజమాని రాజు జీవితం చుట్టూ తిరిగే కథ ఇది. కుటుంబం, స్నేహితులతో సరదాగా సాగిపోతున్న అతని లైఫ్‌లోకి కథానాయిక ప్రవేశించాక జీవితం ఒక్కసారిగా మలుపులు తిరుగుతుంది. మరి ఆమె వల్ల అతని జీవితంలో చోటు చేసుకున్న పరిణామాలేంటి అన్నది ఆసక్తికరం. యాక్షన్‌తో పాటు బలమైన భావోద్వేగాలు, చక్కటి సంగీతంతో మిళితమైన చిత్రమిది. తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: అర్జున్ బాలా, ఛాయాగ్రహణం: వీఆర్‌కే నాయుడు.